# పుట్టింటికి వెళ్ళిన ఇందిర

రామనాధానికి ఎక్కడా వుద్యోగం దొరకలేదు. దొరికిందాకా అన్నగారు ప్రతి అయిదోతారీకూ పంపే ముప్ఫైరూపాయిలే ఆధారం. ఆ ఆధారం గూడా యిపుడు తొలిగిపోయింది. ఆ అన్నగారు వుద్యోగంలో రివర్షను పొందాడు. పైనవచ్చే ఆదాయం తగ్గిపోయింది. అందువల్ల ఆయన యీ డబ్బు పంపటం మానేస్తానని రాశాడు. ఆ వుత్తరం రామనాధానికి పిడుగులాగా తగిలింది. అందులో యింకా యీ ముక్కలున్నై—"నువ్వుద్యోగం లేకుండా ఆర్నెల్లనించీ బెజవాడలో సంసారం చేస్తున్నావు. ఏవుద్యోగం దొరకనప్పుడు ఇంకా ఆ వూళ్ళోనే వుండాల్సిన అవసరం కనిపించదు. నీకు బెజవాడ విడిచిపెట్టటం యెందుకు ఇష్టం లేదో నాకర్థంగావటంలేదు. నీకేం అభ్యంతరంలేకపోతే యీ వూళ్ళో నాదగ్గరే వుండి నిశ్చితంగా కాపరం చెయ్యొచ్చును. నేనూ నా వుద్యోగపు వ్యవహారాలన్నీ స్వయంగా చూచుకోలేక పోతోన్నాను. ఈ యేర్పాట్లవల్ల మనిద్దరికీ లాభమే వుంటుంది. నా ఆర్థిక వ్యవస్థలో దారుణమైన మార్పులు రావటంవల్ల యీ విధంగా వ్రాయవలసి వచ్చింది. అన్యథా భావించవొద్దు...." అన్యథా భావించడానికి మాత్రం యేముందిగనక! రామనాధం గుండె రాయి చేసుకుని ఆలోచించాడు. అక్కడికి వెళ్ళటంవల్ల తన ధీమాకేమీ తక్కువగాదు గాని-అసలు ధీమా తనకేం యేడ్చింది గనక!-తోటికోడళ్ళ మధ్యను పోట్లాటకు విరామం వుండదు.

అసలు రామనాధం మొదట్లో 'పెళ్ళి చేసుకోను' అనటానికి, కారణాలు యిలాంటివే! ఆ పెళ్ళిచేసుకుని, ఓ పిల్లవాడిని కనటం వల్లనేగదా నలుగురిముందూ దేబిరించవలసి వచ్చింది తనిప్పుడు. కట్నం అనే ఆశ కలిగించజూచిన తలిదండ్రులూ, 'పెళ్ళిచేసుకోకండా వుండటం అదేం?' అన్న దగ్గరి దూరపు చుట్టాలూ ఇవాళ వొచ్చి తనని ఆదరించరేం? కడుపునిండా

తన సంసారం వొకరోజు తృప్తిగా తింటానికి లేదే! తను కష్టాలు పడకుండా అర్థం ఉన్నది. కాని ఎవరో ఒకమ్మ కన్న పిల్లని చేసుకుని, కష్ట భాగం పంచటానికి తనకేం అధికారం వుంది, అడిగేవాడు లేడుగాని కవటం ఇందిరని ఎందుకు యిచ్చారు? తన ముఖ సౌందర్యాన్ని చూచి యిచ్చి డబ్బు అందం చూసి తనను యే హృదయంగల యువతీ వివాహానికి ఒప్పు మనం చొప్పకోదని అతనికి తెలుసు. తన ప్రతిభ, తెలివితేటలూ వినియోగించి డబ్బుకు సంపాదించిన బి. ఏ. పట్టా చూచి ఇచ్చారు. అపుడు గొప్ప తెలివిగలవాన్నదాని తనని పొగడని వాళ్ళు లేరు. తనకేదో ఘనమైన భవిష్యత్తుందనీ, నాధం ప్రఖ్యాతులు తనకోసం ఎదురు చూస్తోన్నావనీ అనని వాళ్లు లేరు. దుకని యివాళ వాళ్లంతా యేమయ్యారు? ఒక్కరూ తనవంక చూడరేం? వా ఒక్కరికి గుర్తులేడా తను?

ధం

ఇంతకూ రామనాధాన్ని మరీ ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే ఇం ది ర గూడా తనని యీనాడు మెచ్చుకోలేకపోవటం! తను విధ ప్రతి పనిలోనూ చెడుని యివతలకు లాగి తనని రోజల్లా దెప్పుతూ ఉం ఇందిర పనిగా పెట్టుకొన్న ఈ ఇందిర నిజ స్వరూపాన్ని గురించి తనేం చక చించుకున్నాడు-ఆవిడతో ముఖాముఖి పరిచయం ఏర్పడకముందు? మీ అనుకున్న ప్రతిదానికి వ్యతిరిక్తంగానే జరుగుతూండటానికి తనేం చి గలడు, ప్రతి క్రియ పరిస్థితులకు తల వొగ్గివుండటంతప్ప! అంతే ణ కున్నాడు రామనాధం.

అతను గతించిన సంగతులకు పశ్చాత్తాప పడకండా ఎప్పుడూ ముందును గురించే ఆలోచిస్తూవచ్చాడు, కాని అపుడపుడూ వెనకటి గా తులు జ్ఞాపకంవచ్చి మనసుని ఆందోళన పరచటం, కొంత తూనిక ఆకని మూలంగా కోల్పోవలసి రావటం, తేరుకోటానికి కొంత కాలం వ్యయం కావటం ఈ కాలం అంతట్లోనూ ఇందిర చెప్పే మాటలు నిజమే నేమోనా

ం కలగటం జరుగుతూంది! సహన శక్తి బొత్తిగా లేకపోవటం
ప్పు గాదనుకున్నాడు రామనాథం.

ర్తవ్యాన్ని వూహించటంలో అతనికి అణుమాత్రమూ సాయపడ
దిర. పైపెచ్చు సాయపడటానికి నిరాకరించింది. ఏ మాటకా
ప్పుకోవలసివస్తే-యీ విషయం మినహా తతిమా వాటి అన్నింటి
ఇందిర అతనికి సాయం వొస్తుంది. అన్యోన్యానురాగం వుద్యోగం
లో మాత్రం భేదిస్తుంది. ఇది చూచేవాళ్ళకి కాస్త తమాషాగా కని
, వాళ్ళకు అలవాటే అయివుండాలి. మొదటి విషయం-రామనాథం
ా డ వొ ద ల దల్చుకోలేదు. ఇందుక్కారణాలు అనేకం వున్నయ్.
చెప్పటానికి కుదరక పోయినా కొంతవరకు ముఖ్యమైనవే! రామ
నికి ప్రస్తుతావస్థనుంచి అవతల బడటానికి వుపయోగిస్తవనే ఆశ యే
నోవుంది. ఈ కారణాలు మరొకళ్ళకు అర్థకాకుండావుండి, వాళ్లకు
నొక అమాయకుడో లేక యిట్లా వ్యర్థజీవితాన్ని అపేక్షిస్తున్న వాడోననే
ని కలిగిస్తాయి. వివిధమయిన ప్రజాభిప్రాయాలకు అతడు బాధ్యుడు
కు. ఇంత కాలమూ తన కండగానిల్చిన అన్నగారిమాట వినకపోవటం
ం అనుపించుకొనదేమోనని అతనికి అనుమానం. అతనికి ఇందిర విష
ు అగోచరమవసాగింది. తనకేమీ ఆ దా య ం లేకుండా వుండటం
కంగావుండి, అందుకు అంతులేకుండా సాధించినా, అవసరమైన ఖర్చు
పాకులాడకుండా వుండటమేగాక అవసరాలను గూడా తగ్గించుకొనే
ు అలవరచుకుంది. ఇంట్లో వస్తువులకు కొద్దియిబ్బంది కలిగినా తనని
ు అనదు, ఏమనుకోవాలి, నవ్వాలా యేడవాలా అన్న సందిగ్ధావస్థలో
డు. ఎంతగా ఆలోచించినా అన్నగారి యింటికి వెళ్లటం అంత సబ
కనిపించలేదు అతనికి. ఎంత సొంత అన్నే అయినా యావజ్జీవమూ
నమీదే ఆధారపడి నలుగురి నోళ్ళలోనూ చౌక అయిపోవటం రామ
థానికి అవరోధించవలసిన అసందర్భంగానే కన్పించింది, దూరంగావుండి

గుట్టుగా బ్రతకటానికి యింతవరకూవున్న అవకాశం యి వాళతో పోయింది.

రోజులు గడుస్తున్నయ్. కాని రామనాథం సంసారం దుర్భరంగానేవుంది. ఇందిర దగ్గిర వున్న డబ్బూ అయిపోయింది. తింటూన్నన్నాళ్ళూ రామనాథం ఆడవాళ్ళుడబ్బు దాచుకుంటారని అనుకుంటాం గాని, యిట్లా కర్చు చెయ్యగలిగితే వాళ్ళకూ, ఆ చరితార్థత దక్కినట్లే అనుకున్నాడు. అవకాశంకోసం ఎదురు చూస్తో లాగా, ఇందిర సాధిస్తోనేవుంది, ములుకుల్లాంటి మాటలని. రామ వాటిని గమనించకుండా తిరగటం ఆవిడకు చిరాకే కలిగించింది-అం అనడం మానేయ లేదుగాని.

తనబ్రతు కెపుడైతే దుర్లభం అని తోచిందో అపుడే రామ భార్యతో ప్రస్తావించాడు యీ విషయం. ఇందువల్ల ఏమీ ప్రతి వుండదని అతనికి తెలుసును. కాని యీ చర్చ అత్యవసరం అని, అభిప్రాయం తను తెల్సుకోకుండా వుండటం తప్పనీ భావించాడు. ఇ తన సొంత మాటలు నాలుగయిదు అన్నది, అవేవీ అతన్ని కలత పర పోగా అతనిట్లా అన్నాడు: "ఈ విషయంలో నన్ను నిందించి వ లాభంలేదు. నా అసమర్థత నాకు బాగానే తెలుసు. ఈగడ్డు పరిస్థితిలో బయటపడటానికి సాధనోపాయాలు నీకేమైనా తోస్తే చెప్పు. వాటిని ఆచ పెట్టటానికి నేను జంకను" సూటి సమాధానంకోసం కొద్దిసేపు ఆలోచి చివరకిట్లా అన్నది ఇందిర-"ఉపాయాలు నన్నా అడుగుతారు? ఎక్క వుద్యోగాలు దొరకవంటారు. రోజూ పేపర్లో అన్నన్ని పేజీలు-" మాట పూ గాకుండానే-"అవన్నీ మనకోసం గాదు" అన్నాడు. ఇందిరకి నిజం కోపం వచ్చింది. "ప్రాణాలు తీసుకోటం తప్ప మరోసాధనం నాకు పించటంలేదు" పెదిమలు వణుకుతూ వివేచనాజ్ఞానాన్ని కించితయినా వుపయోగించకుండా తొందరపడి అన్నది ఇందిర. రామనాథం హేళనగ

నవ్వి "ప్రాణాలు తీసుకోటం మాత్రం అంత తేలికనుకున్నావా? నువ్వీ మాట అనటం యెవరైనా విన్నట్టయితే యీపాటికి మనం కారాగారానికి నడుస్తూండేవాళ్ళం" అన్నాడు. ధోరణి మార్చవలసిన అవసరాన్ని రామ నాధం గుర్తించాడు.

"నాకో స్నేహితు డున్నాడు" అన్నాడు.

"ఎందుకు స్నేహితులంతా? చేత డబ్బున్నప్పుడు ఎగరేసుకు పోవ టానికి? కష్టకాలంలో ఆదరించేవాళ్ళు-"

"ఆగు ...మనకు కష్టకాలం కానిదెపుడు? అనవసరంగా వాళ్ళ మీద విరుచుకుపడిమాత్రం యేం లాభంవుంది? పూర్తిగా విను. అతనో వుద్యోగం చేస్తున్నాడు. కాని దానిలో అతనికి తృప్తిలేదు దాన్ని నాకు వొదిలి అతను యింకోటి చూచుకుంటానంటాడు. ఆ సంగతి ఏమయేదీ ఇంకో వారానికిగాని తేలదు. ఆ వారమూ మనం యిక్కడే వుండాలి. కది లామా ఆశలేదన్న మాటే!"

"మరి యీ వారమూ గడవటం యెట్లా? నా దగ్గిరున్నదాంతో యింకా వొకటిన్నరరోజు గడుస్తుంది. తక్కిన కాలం.... తీరా అదేదో కుద రక, ఎటన్నా పోవాల్సివస్తే చేతిలో రాగిదమ్మిడీ వుండదు.... అయినా ఆ వుద్యోగం వొస్తుందని నమ్మకం లేదు గదా!"

"నాకుంది ..."

"మీరట్లా అంటోనే వుంటారు. పోనీ అట్లాగే అనుకుందాం. ఎవరి దగ్గరైనా వో పాతిక బదులు తీసుకోండి....తర్వాత యివ్వొచ్చుగా!...."

ఈ వారం ఎట్లాగో గడిచేస్తే-అనే ఆశ రామనాధానికి పూర్తిగావుంది. కాని అప్పెవరిస్తారు? అందరికి తనే బాకీవుంటే! ఆశ ఓ మూలనుంచి బలంగా పీకుతూండటంవల్ల-అబద్ధాలాడి, అభిమానాన్ని చంపుకుని, పది రూపాయిలు సంపాయించాడు-అప్పుగా! కాని, వారమూ గడించింది-ఆశలూ

అడియాసలై వూరుకున్నై. ఆ స్నేహితుడు తన వుద్యోగం వొదులుకోలేదు. దానికి రామనాథానికి అంతుపట్టనంత వెనుక కథ వుంది. ఇది జరిగిన తర్వాత అతనికి బుర్ర పూర్తిగా తిరిగిపోయింది, ఇందిర తనలో ఇటీవల యెక్కువైన కోపతాపాలు లోలోనే దిగమింగుకుని—అతనంటే యెంతో సాను భూతి వున్నట్లుగా నటిస్తోంది-ఈ నటనకంతా కారణం రామనాథాన్ని బెదరగొట్టకుండా వుండాలన్న తలంపే! అవును. అతను పిచ్చివాడై పోతాడని ఆమె భయపడింది. కాని భార్యతో జరిపిన ప్రస్తావనలలో అతను అన్నగారి యింటికి వెళ్ళటాన్ని గురించి యెత్తలేదు. ఇందిరకూ యిది సుత రామూ యిష్టంలేదు. ఒక కుటుంబంలో దాదాపు తనకన్న యెక్కువ హక్కులు లేని స్త్రీ తనను-"నీ మొగుడికి వుద్యోగం లేదు, దిక్కుమాలిన వాళ్ళయి మాయింట వొచ్చిపడున్నారు" అంటే తను సహించగలదా! ఈ మాటపట్టింపులకే భయపడి రామనాథం అన్నగారింటికి వెళ్ళటంకన్నా ఇందిర, పుట్టింటికి వెళ్ళటమే నయమని తీర్మానించాడు. పుట్టింటికి వెళ్ళ టాన్ని గురించి ముందు ఇందిరే యెత్తింది. "కొన్నాళ్లు మా యింటికి పోదాం. మానాన్న మీకెక్కడైనా వుద్యోగం సంపాదించి పెడతాడేమో! పస్తులు పడుకోటం యేమంతొచ్చింది" అంది. "అంతకన్న మరో ఉపాయం లేనప్పుడు గదా!" అన్నాడు.

"ఏమున్న దేమిటి?" అంది ఇందిరలోని అభిమానాన్ని చంపుకుని.

"నువ్వెళ్ళు"-రామనాథం ఆవిడ ముఖంలోకి గుచ్చి చూస్తో అన్నాడు: "మీ నాన్న యింటికి నువ్వెళ్ళు. నేను యిక్కడే ఏ స్నేహితుల యింట్లోనో...."

తనొక్కతే వెళ్ళటం ఇందిరకు నచ్చలేదు. "మిమ్మల్ని విడిచి నే నొక్కదాన్నీ వుండలేను. కాస్త కనిపెట్టేవాళ్ళు లేకపోతే మీరో వారానికి యిట్లా ఉండరు" అంది.

"ఫరవాలేదు. నువ్వెళ్ళిపో. నాకోసం మీవాళ్ళు పిలవకపోయినా అభిమానం చంపుకుని నువ్వెళ్ళు. నే నిక్కడ ఎట్లాగో వుండగలను! వుద్యోగం అవగానే రాస్తాను, వొద్దుగాని. నాకేం ఫరవాలేదు, బాబుని బాగా చూస్తోండు"

ఇందిరకు ఇది నచ్చకపోయినా తప్పలేదు. రామనాథం యీ విషయంలో బాగా ఆలోచించాడు. వాళ్లకు తనంటే ఎంతో నిర్లక్ష్యం. తనంటే అభిమానం చూపే ఇందిర అంటేనూ నిర్లక్ష్యం-అంతా తన మూలానేగద! ఇందిర కొన్నాళ్లపాటు పుట్టింట వున్నట్టు అవుతుంది. తను వాళ్లని కష్ట పెడుతున్నాననే బెంగ తప్పుతుంది. కాని....ఇందిర మనసులోని నిప్పు చల్లారదు. దాని నార్పగల నీళ్లు రామనాథం సమకూర్చుకో లేదు ఇన్నాళ్ళుగా బెజవాడలో ఉంటున్నా. దూరంగా వుండి అతన్ని గురించి ఆలోచిస్తూ కృశించటంలో వున్న శాంతిఏమిటి? ఎవరెంత వొద్దన్నా అక్కడ తనకు సర్వహక్కులూ వున్నైగదా అనే ధీమాతో ఒప్పుకుంది ఇందిర.

ఒక్కటే రిక్షా తెచ్చి అందులో సామాను పెట్టించి, తను కూర్చున్న తర్వాత పిల్లాడిని అందిస్తోండగా అన్నది ఇందిర: "మీరూ ఓ రిక్షా చేసుకోరాదూ?" అని! రామనాథం నవ్వి వూరుకున్నాడు. రైలుస్టేషను అక్కడికి రెండు మైళ్లకి తక్కువ వుండదు. కాని యీ దూరం రోజూ అతను తిరిగే దూరంలో ఎన్నోవంతో తెలియదా పిల్లకు. సాధారణ వేగంలో నడుస్తున్నది రిక్షా. ప్రక్కగా రామనాథం అనుసరిస్తున్నాడు,

రైలు కదలబోతోండగా అంది ఇందిర: "మళ్ళీ ఎన్నాళ్ళకో కలుసుకోవటం?" అని, కనుగొనల్లోంచి వొస్తూన్న నీటిని ప్రయత్న పూర్వకంగా ఆపుకుంటూ. "ఎన్నాళ్ళకోనా? నెల తిరక్కుండానే వుద్యోగం సంపాయించనా?" అన్నాడుగాని అతనికి అర్థం కాలేదు కర్తవ్యం.

* * *

మెట్లెక్కి వసారాలోకి వొచ్చినించున్న తమ్ముడిని చూచి రామ్మూర్తి ఆశ్చర్యపడలేదు. "కూచో. పిల్లల్ని తీసుకురాలేదేం?" అన్నాడాయన. స్థిమితంగా మంచం వాల్చుకుని కూచుంటూ "అటుపంపా వాళ్లని" అన్నాడు. "వాళ్ళనటుపంపి నువ్విటు వచ్చావన్నమాట?" అన్నాడాయన. తీవ్రంగా చూస్తూ,

తాగటానికి మంచినీళ్ళు తెచ్చిచ్చి తలుపు పక్కగా నించుని వదినెగారు "మా చెల్లెలూ, పిల్లాడూ కులాసా?" అంది. "ఆ! ఈ పాటికి పుట్టింట్లో నలుగురిచేతా చీవాట్లు తింటూంటారు" అన్నాడు రామ్మూర్తి, రామనాథంవంక అవహేళనగా చూస్తోనే. రామనాథం కంఠం బిగుతు చేసుకుని "నే నిక్కడ వుందామని వచ్చాను. నా పరిస్థితి నీకు తెల్సు. నాకో వుద్యోగం చూపించు, ఆఖరుకు జవాను పనయినా సరే" అన్నాడు "ఏం, బెజవాడలో అలాంటిది దొరకలేదా నీకు?" అన్నాడు అన్న పూర్వపు ధోరణిలోనే.

"నువ్వింకా నన్ను దెప్పిపొడిచి లాభంలేదు. పరిస్థితులు నన్నిట్లా తయారు చేసినై. పాతిక పైనముట్టే వుద్యోగం చాలు నాకు" అన్నాడు.

"నీకా బెంగక్కర్లేదు. హాయిగా నాదగ్గిరే వుండు, వుద్యోగం అవసరం లేకుండా గడిపేస్తాను." రామనాథం "నే నీవూళ్లో వుద్యోగం లేకుండా వుండలేను నామాట విను" అన్నాడు. రామ్మూర్తి అతని ధోరణిని సరిగా అర్థం చేసుకోలేదు. "నీ కీవూళ్లో వుద్యోగం యెక్కడ దొరుకుతుంది, బెజవాడలోనే దొరకందే?" అన్నాడు 'బెజవాడ' నొక్కినొక్కి.

"నువ్వేదో చూపిస్తావని వచ్చాను" అన్నాడు రామనాథం, బలవంతాన.

ఇంతలో భోజనాల పిలుపు వొచ్చింది. రామ్మూర్తి "ముందు భోజనానికి లే, తర్వాత ఆలోచిద్దాం" అన్నాడు. రామనాథం ఛటుక్కున

"నాకప్పుడే ఆకలిలేదు. ఐనా యీ విషయం తెలితేగాని నేనేమీ చెయ్య లేను" అన్నాడు.

"నీ అనుమానాలు నాకు తెలుసు. అయితే నువ్వే నా వుద్యోగం చెయ్యి. నేను నీ పోషణలోనే వుంటాను" అన్నాడు రామ్మూర్తి. రామనాథం అన్న అందించిన ఇస్త్రీ ధోవతీ పుచ్చుకున్నాడు.

ఇంత తేలిగ్గాను, తమాషాగాను యీ వ్యవహారం పరిష్కారం అవుతుందని రామనాథం అనుకోలేదు. తీరిగ్గా భోజనాలయిన తర్వాత 'పుట్టింటికి వెళ్ళిన ఇందిర'కు వుత్తరం రాశాడు, వెంటనే బయల్దేరి రమ్మని. ●

(తెలుగు స్వతంత్ర)